RNI NO.APTEL/2006/18110

ప్రతి అక్షరం... ప్రజల పక్షం....

# ప్రజాగళం

తెలుగు దినపత్రిక

శుక్రవారం 25 - 09 - 2026

## ఓయూకు రూ. 1000 కోట్లు కేటాయించాలి

ఉస్మానియా యూనివర్సిటీకి రూ.వెయ్యి కోట్లు కేటాయిస్తామని ప్రకటించిన ప్రభుత్వం ఆ హామీని అమలు చేయాలని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. ఓయూ లా కళాశాలలో నిర్వహించిన వినాయక చవితి వేడుకల్లో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఓయూ లా కళాశాల విద్యార్థులు కనీస సౌకర్యాల కోసం ఐదారు నెలలుగా ఆందోళనలు చేస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడం అన్యాయమన్నారు. మెస్ సౌకర్యం అనుకూలంగా లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. తాగునీటి సమస్యతో పాటు విద్యార్థుల గదుల్లోకి పాములు వస్తున్నాయని పేర్కొన్నారు.



### చిన్న పిల్లల ఆసుపత్రుల్లో

# భద్రతా ప్రమాణాలపై ప్రత్యేక దృష్టి.

## ప్రభుత్వ , ప్రైవేట్ ఆసుపత్రుల ప్రతినిధులతో సీపీ , డీ.ఎం హెచ్.ఓ సమీక్ష.

నిజామాబాద్ క్రైమ్ సెప్టెంబర్ 24 (ప్రజాగళం ) ప్రభుత్వ ప్రైవేటు ఆసుపత్రులలో చిన్నారుల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య సూచించారు. ఆదిలాబాద్ జిల్లా రిమ్స్ ఆసుపత్రిలో చోటుచేసుకున్న సంఘటనను దృష్టిలో ఉంచుకొని , నిజామాబాద్ జిల్లాలో చిన్నారులకు వైద్య సేవలు అందిస్తున్న ప్రభుత్వ , ప్రైవేట్ ఆసుపత్రుల్లో భద్రతా ప్రమాణాలను సమీక్షించేందుకు ప్రత్యేక సమావేశం కామెండ్ కంట్రోల్ హాల్ లో గురువారం సమీ క్ష సమావేశం నిర్వహించారు. నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి రాజశ్రీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశానికి ప్రభుత్వ , ప్రైవేట్ ఆసుపత్రుల నిర్వాహకులు , వైద్యులు , సంబంధిత అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆసుపత్రుల్లో చిన్నారుల భద్రత , అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన చర్యలు , అగ్ని ప్రమాదాల నివారణకు చేపట్టాల్సిన ముందస్తు చర్యలు తదితర అంశాలపై క్షుణ్ణంగా చర్చించారు. ప్రత్యేకంగా ఫైర్ సేఫ్టీకి సంబంధించిన అంశాలపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. ఆసుపత్రుల్లో అగ్నిమాపక పరికరాల అందుబాటు, వాటి పనితీరు, అత్యవసర నిష్క్రమణ మార్గాలు, ఫైర్ అలారం వ్యవస్థ , విద్యుత్ భద్రత , సిబ్బందికి ఫైర్ సేఫ్టీపై అవగాహన , అత్య వసర సమయంలో రోగులను సురక్షితంగా తరలించే విధానం తదితర అంశాలను పరిశీలించారు. చిన్నారులు చికిత్స పొందుతున్న ప్రాంతాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా



2లో

## గణేష్ నిమజ్జనం.. 36 గంటలు మద్యం దుకాణాలు బంద్



నిజామాబాద్, సెప్టెంబర్ 24 (ఇందూర్ నేత్రం): గణేష్ నిమజ్జనం సందర్భంగా శాంతి భద్రతల పరిరక్షణకు ముందస్తు చర్యల్లో భాగంగా నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మద్యం దుకాణాలను మూసివేయనున్నట్లు పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య, ఐపీఎస్ తెలిపారు. నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్ల పరిధిలోని కల్లు దుకాణాలు, కల్లు డిపోలు, ఐఎంఎల్ షాపులు, 2-బీ బార్లు, క్లబ్బులు, టిడి-1, టీఎస్‌బీసీఎల్ తదితరాలను ఈ నెల 25న సాయంత్రం 6 గంటల నుంచి 27న ఉదయం 6 గంటల వరకు మూసివేయాలని ఆదేశించారు. తెలంగాణ ఎక్సైజ్ చట్టం-1968లోని సెక్షన్ 20(1) ప్రకారం ఈ నిర్ణయం తీసుకున్నట్లు కమిషనర్ పేర్కొన్నారు.

## అమ్రాత్ తండాలో ఘనంగా వినయ్ రెడ్డి జన్మదిన వేడుకలు



ఆర్మూర్ సెప్టెంబర్ 23 (ప్రజాగళం) మాకూరు మండలం అమ్రాద్ తండా గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వినయ్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని కేక్ కట్ చేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వినయ్ రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించారు. వినయ్ రెడ్డి జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిచి మంత్రి పదవి పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నందిని ఉప సర్పంచ్ సంతోష్ , గ్రామ కమిటీ అధ్యక్షుడు జగవత్ రమణ నాయక్, బూత్ అధ్యక్షుడు మౌన్ నాయక్, కాంగ్రెస్ నాయకులు గంగారం తదితరులు పాల్గొన్నారు.

## పోచారం గ్రామంలోని విపషణ ధ్యాన కేంద్రంలో వ్యక్తి ఆత్మహత్య...ఎడపల్లి ఎస్ఐ ముత్యాల రమ వెల్లడి..

ఎడపల్లి,సెప్టెంబర్ 24: (ప్రజా గళం): నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం పోచారం గ్రా మంలోని విపాసన ధ్యాన కేంద్రంలో డోంగ్రే అశోక్(55) అనే వ్యక్తి గురువారం మధ్యాహ్నం సీలింగ్ ఫ్యాన్ కు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు.

ఎడపల్లి ఎస్ఐ ముత్యాల రమ తెలిపిన వివరాలు ప్రకారం..నిర్మల్ జిల్లా భైంసా గ్రామంలోని శాస్త్రి నగర్ కాలనీకి చెందిన డోంగ్రే అశోక్ కుమారుడు రెండు సంవత్సరాల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు.అప్పటి నుండి అశోక్ మానసికంగా క్రుంగిపోతు మనోవేదనకు గురవుతు న్నాడని,ఎవరితో సరిగా మాట్లాడకుండా ముభవంగా ఇంటి వద్దనే ఉంటున్నాడని కుటుంబ సభ్యులు తెలి పారు.డోంగ్రే అశోక్ ఆరోగ్యం బాగాలేదని,మానసిక ప్రశాంతతకు కోసం కుటుంబ సభ్యులు ఎడపల్లి మండ లం పోచారం గ్రామంలోని విపాషణ ధ్యాన కేంద్రానికి ఈ నెల 16వ తేదీన తీసుకువచ్చి జాయిన్ చేశారు.ధ్యాన కేంద్రంలో ఉంటున్నాడు.అయితే 23 తేదీన రాత్రి భోజ నం చేసిన అశోక్ తన రూమ్ లో పడుకుంటానని చెప్పి వెళ్లాడని అన్నారు.రూమ్ కు వెళ్లిన డోంగ్రే అశోక్ గురు వారం మధ్యాహ్నం వరకు కూడా బయటకు బయటకు రాకపోయేసరికి అనుమానం వచ్చి తలుపులు పగుల గొట్టి లోపలకెళ్లి చూడగా ఫ్యాన్ కు తాడుతో ఉరివేసు కొని ఆత్మహత్య చేసుకుని ఉన్నాడని తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదుమేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రమ తెలిపారు.

# గణేష్ శోభాయాత్ర కోసం పటిష్టమైన నిఘా.

- 1300 మంది పోలీసులతో భారీ ఏర్పాట్లు.
- డ్రోన్ కెమెరాలతో పర్యవేక్షణ, 200 సీసీ కెమెరాలతో గట్టి నిఘా.
- గణేష్ విగ్రహాల నిమజ్జనానికి సిద్ధమైన రథశీ.



నిజామాబాద్ సెప్టెంబర్ 24 (ప్రజాగళం ప్రతినిధి ): గణేష్ శోభాయాత్రకు నిజామాబాద్ పోలీస్ శాఖ పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేపట్టింది. శోభాయాత్ర సాగే ప్రాంతాలలో డ్రోన్ కెమెరాలతో పాటు సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. బందోబస్తు ఏర్పాట్లను నిజామాబాద్ పోలీస్ కమిషనర్ ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. శుక్రవారం ఉదయం దుబ్బ ప్రాంతం నుండి శోభా యాత్ర ప్రారంభం కానుంది. ఇందుకోసం సార్వజనిక్ గణేష్ మండలి వారు అన్ని ఏర్పాట్లు చేపట్టారు. దారి పొడవున అవసరమైన అన్ని వసతులను ఏర్పాటు చేశారు. ఇప్పటికే రథయాత్ర సాగే ప్రాంతాలలో గుంతలను పూడ్చివేశారు. నిజామాబాద్ జిల్లా కలెక్టర్ భవిష్ మిశ్రా తో పాటు పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్త రూట్ మ్యాప్ ను పరిశీలించారు. ఎప్పటికప్పుడు అధికారులు అప్రమత్తంగా ఉండాలని తగు జాగ్రత్తలు తీసుకోవాలని అర్బన్ ఎమ్మెల్యే ధనపాల్ సూర్యనారా యణ గుప్త అధికారులకు సూచించారు. భారీ వినాయక విగ్రహా లను బాసరతో పాటు ఉమ్మెడ తదితర గోదావరి లో నిమజ్జనం చేసే విధంగా ముందస్తు చర్యలు చేపట్టారు.

2లో

## గణేష్ నిమజ్జనం సందర్బంగా శాంతి భద్రతలను దృష్టి లో ఉంచుకొని వైన్స్ షాపులు,కల్లు దుకాణాలు బంద్ : పోలీస్ కమిషనర్ వెల్లడి.



బోధన్ ప్రతినిధి,సెప్టెంబర్ 24: (ప్రజా గళం) నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని బోధన్, నిజామాబాద్, ఆర్మూర్ డివిజన్ పరిధిలో గల వైన్స్ షా పులు,కల్లు దుకాణాలు మూసి ఉంచాలని నిజామాబా ద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య ఆదేశించారు. ఈ నెల 25 సాయంత్రం నుండి వైన్స్,కల్లు దుకాణాలు బంద్ చేయాలని అన్నారు.సెక్షన్ 20(1) తెలంగాణ ఎక్సైజ్ యాక్ట్ 1968 ప్రకారంగా..గణేష్ నిమజ్జనం నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా శాంతిభద్రతలను దృష్టిలో ఉంచుకొని ముందస్తు చర్యలలో భాగంగా జిల్లాలో గల వైన్స్ దుకాణాలు,కల్లు డిపోలు,ఐ.ఎమ్.ఎల్ షాప్స్ / బార్ లు,/క్లబ్బులు/టాడి-1 అలాగే టి.యస్.బి.సి.ఎల్ తదితర వాటిని ఈ నెల సాయంత్రం 6 గంటల నుండి తేది : 27 తేదీ ఉదయం 6 గంటల వరకు మూసి ఉం చాలని సిపి.పి.సాయి చైతన్య తెలిపారు.ఈ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు.

## చిన్న పిల్లల ఆసుపత్రుల్లో భద్రతా ప్రమాణాలపై ప్రత్యేక దృష్టి.

ఆసుపత్రుల యాజమాన్యాలు ముందస్తు భద్రతా చర్యలను తప్పనిసరిగా పాటించాలని అధికారులు సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో పోలీస్ , ఫైర్ సర్వీసెస్, వైద్య సిబ్బంది సమన్వయంతో వేగంగా స్పందించే విధంగా అవసరమైన ఏర్పాట్లు , మాక్ డ్రిల్ నిర్వహించాలి అని సూచించారు.ఆసుపత్రుల్లో భద్రతా ప్రమాణాల అమలులో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని , లోపాలు గుర్తించినట్లయితే వెంటనే సరిదిద్దే చర్యలు చేపట్టాలని సమావేశంలో సూచించారు.చిన్నారులు , వారి తల్లిదండ్రులు, ఆసుపత్రికి వచ్చే ప్రజలకు సురక్షితమైన వాతావరణం కల్పించడమే ప్రధాన లక్ష్యంగా , ప్రభుత్వ , ప్రైవేట్ ఆసుపత్రుల యాజమాన్యాలు పోలీస్ , వైద్య ఆరోగ్య శాఖ, ఫైర్ సర్వీసెస్ అధికారులతో సమన్వయంతో పనిచేయాలని పోలీస్ కమిషనర్ సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపు డీసీపీ అడ్మిన్ శ్రీ ఎన్ శుభం ప్రకాష్ , డిఎం అండ్ హెచ్ ఓ బి. రాజశ్రీ , జిల్లా ఫైర్ అధికారి టి. పరమేశ్వర్ , ఎన్.ఎస్.సి ప్రెసిడెంట్ డాక్టర్ కవిత రెడ్డి , డిసిహెచ్ఎస్ డాక్టర్ శ్రీనివాస ప్రసాద్, ఐ.ఎం.ఏ ప్రెసిడెంట్ డాక్టర్ విశాల్ , ఎలక్ట్రిసిటీ ఎస్.ఈ శ్రీ పి.వి రాజేశ్వర్ రావ్ , నిజామాబాద్, ఆర్మూర్ , బోధన్ , ట్రాఫిక్ , సిసిఆర్.బి , ఎ.సి.పి లు శ్రీ ప్రకాష్ , వెంకటేశ్వర రెడ్డి , శ్రీనివాస్, మస్తాన్ అలీ , గురు నాయుడు , స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్లు శ్రీధర్ రెడ్డి , మల్లేశం, జిల్లాలోని చిన్నపిల్లల సంబంధించిన డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ శోభాయాత్ర కోసం పటిష్టమైన నిఘా.

ప్రమాదాలు జరగకుండా నిమజ్జన ప్రదేశాలలో ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నారు.నిజామాబాద్ పోలీస్ కమిషనరేటు పరిధిలోని నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్ లలోని అన్ని గణేష్ విగ్రహాల నిమజ్జనోత్సం శోభాయాత్ర సందర్భంగా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య తెలిపారు.గణేష్ నిమజ్జనోత్సవ శోభాయాత్ర శాంతియుతంగా సజావుగా నిర్వహించేదుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని, అన్ని డివిజన్ పరిధిలలో ప్రధాన నిమజ్జన మార్గాల్లో దాదాపు 1300 మందికి పైగా పోలీస్ సిబ్బందిని నియమించామని,సీసీ కెమెరాల ద్వారా నిఘా డ్రోన్ కెమెరాలతోపర్యవేక్షణ, ట్రాఫిక్ నియంత్రణ కోసం ప్రత్యేక బృందాలు ఏర్పాట్లు చేపట్టారు. ఏర్పాట్లను పోలీస్ సిబ్బందితో పాటు ఎక్సైజ్ శాఖ, ఫారెస్టు శాఖ, ఎన్.సి.సి, ఎన్.ఎస్.ఎస్ వారితో బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది.అనుమానస్పద వ్యక్తులు, వస్తువులు కనిపించినప్పుడు వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వలని పోలీస్ కమిషనర్ సాయి చైతన్య ప్రజలకు సూచించారు. రథయాత్ర సందర్భంగా ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ ను డైవర్షన్ చేశారు. ఆడియో సిస్టమ్స్ నిర్ణీత స్థాయిలో ఉపయోగించాలని, డి.జేలు పూర్తిగా నిషేధించడం జరిగిందన్నారు. ఎటువంటి పుకార్ల ను నమ్మకుండా గణేష్ శోభాయాత్రను శాంతియుతంగా ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని, పోలీసులకు సహకరించాలని పోలీస్ కమిషనర్ సాయి చైతన్య ప్రజలకు సూచించారు.మద్యం సేవించి ఊరేగింపులో పాల్గొనే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అత్యవసర సమయంలో సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు 112 డయల్, పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్: 87126-59700 సంప్రదించాలని తెలిపారు.ప్రజలందరూ ఈ గణేష్ శోభాయాత్రను ప్రశాంతంగా నిర్వహించుకోవాలని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య తెలిపారు.

## గుండె వ్యాధిగ్రస్తుల్లో లక్షణాలను గుర్తించి జాగ్రత్త చేపట్టాలి : డాక్టర్ ఎంఎస్ ఆదిత్య.




ఆర్మూర్ సెప్టెంబర్ 23 (ప్రజాగళం): సమాజంలో ప్రతి ఒక్కరికి హార్ట్ బీట్ మానవ మనుగడకు ఒక అవకాశంగా భావించాలని యశోద హాస్పిటల్ ప్రముఖ కార్డియాలజిస్ట్ ఎమ్మెస్ ఆదిత్య స్పష్టం చేశారు. గురువారం పట్టణంలోని ఎంజే హాస్పటల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో యశోద హాస్పిటల్ ప్రముఖ కార్డియాలజిస్ట్ ఎమ్మెస్ ఆదిత్య మాట్లాడుతూ ,మానవ దయానందిన జీవితంలో శరీరంలో వచ్చే మార్పులను గుర్తించాలన్నారు.గుండె సంబంధిత వ్యాధిగ్రస్తులు ముందు వచ్చే లక్షణాలను గుర్తించి జాగ్రత్తలు చేపట్టాలన్నారు. ఈనెల 29న హార్ట్ డే సందర్భంగా గుండె జబ్బుల నివారణకు ఎలాంటి చర్యలు చేపట్టాలని కార్డియాలజిస్టులు యాక్షన్ చేయబోతున్నారన్నారు. తొంభై శాతం గుండె జబ్బులు అరకట్టేందుకు ముందుగా వచ్చే ఆరోగ్య సమస్యలను గుర్తించాలన్నారు. గుండె సంబంధిత వ్యాధిగ్రస్తులు ముందుగా వచ్చే షుగర్, బిపి ఆయాసం ,అలసట వంటి లక్షణాలు కనిపిస్తాయి అన్నారు. ఇలాంటి లక్షణాలు కనిపించిన వారిని ముందుగా బిపి షుగర్ వంటి పరీక్షలు నిర్వహించి గుండె జబ్బు నిర్ధారిస్తామన్నారు.. గుండె జబ్బు లక్షణాలు ఉన్న వారిని వెంటనే శస్త్ర చికిత్సలు జరుగుతామన్నారు. గతంలో ఉబకాయం లాంటి వారికి గుండె జబ్బులు వచ్చేవని అన్నారు. గుండె జబ్బుల పరీక్షల కోసం ఆర్మూర్ పట్టణంలో ఎం జె హాస్పిటల్ లో ప్రతి నెల రెండు రోజులపాటు గుండె సంబంధిత రోగులకు పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. చివరి వారంలో పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు ఈ సమావేశంలో మార్కెటింగ్ మేనేజర్స్ సాయినాథ్ రెడ్డి, సాయికుమార్ లు ఉన్నారు.

# పోషక ఆహారంతోనే ఆరోగ్యం.

### ఐసీడీఎస్ సూపర్ వైజర్ సావిత్రి వెల్లడి.

### నెహ్రూనగర్ లోని అంగన్ వాడి కేంద్రంలో గర్భిణీ మహిళలకు శ్రీమంతం,చిన్నారులకు అన్న ప్రాసన.



ఎడపల్లి,సెప్టెంబర్ 23: (ప్రజా గళం) పౌష్టికాహారంతోనే చిన్నారి పిల్లలు ఆరోగ్యంగా ఉంటా రని,అంతేకాకుండా గర్భిణీలు, బాలింతలు ఆరోగ్యావం తంగా ఉంటారని ఐసిడిఎస్ ఎడపల్లి మండల సూపర్ వైజార్ సావిత్రి అన్నారు.ఎడపల్లి మండలం నెహ్రూనగ ర్ గ్రామంలోని హేమమాలిని అంగన్ వాడి కేంద్రంలో పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా గర్భిణీ మహి ళలకు శ్రీమంతాలు చేశారు.సాంప్రదాయ పద్దతిలో గర్భిణీ మహిళలకు పసుపు కుంకుమ,పువ్వులు, పండ్లు,గాజులు,జాకెట్ బట్ట,ఒడిలో పెట్టి వారి నెత్తిన అక్షింతలు వేసి ఆశీస్సులు అందజేశారు.అనంతరం చిన్న పిల్లలకు అన్న ప్రాసన చేసి తినిపించారు.ఈ సందర్భంగా సూపర్ వైజర్ సావిత్రి మాట్లాడుతూ.. గర్భిణీలు కడుపులోని బిడ్డ ఎదగడానికి మంచి పౌష్టి కా హారం తీసుకోవాలని,ఆకు కూరలు,కూరగాయలు, పండ్లు పప్పు వంటి తీసుకోవడం వలన అప్పుడే పుట్ట బోయే బిడ్డ బలంగా ఆరోగ్యావంతంగా పుడతారని, బాలింతలు కూడా బలమైన పోషకాహారం తీసుకోవా లని,తమ పిల్లలకు తల్లి పాలు తప్పనిసరిగా పట్టాలని, మొర్రి పాలు పిల్లలకు చాల పోషకాలు ఉంటాయని అన్నారు.ఎదిగే కొద్దీ పౌష్టికాహారం పెట్టాలని సూచించారు.గ్రామ ఉపసర్పంచ్ ఇమ్రాన్ ఖాన్ మాట్లాడుతూ.. అంగన్ వాడీ కేంద్రాలలో చదువుకునే చిన్నారి పిల్లలతో కేంద్రాలకు వచ్చే గర్భిణుల మహిళలకు,బాలింతలకు నాణ్యమైన పౌష్టికాహారం అందజేయడం,చిన్నారులకు ఆరోగ్య పరీక్షలను నిర్వహించడం సంతోషకరమన్నా రు.నెహ్రూనగర్ లోని అంగన్ వాడీ కేంద్రాల టీచర్లు చిన్నారులకు,గర్భిణీలకు,బాలింతలకు సకాలంలో పౌష్టికాహారం అందజేయడం,వారి ఆరోగ్య క్షేమాలను ఎప్పటికప్పుడు అడిగి తెలుసుకోవడం పట్ల అంగన్ వా డీ టీచర్లను ఉపసర్పంచ్ ఇమ్రాన్ అభినందించారు.ఈ కార్యక్రమంలో అంగన్ వాడి కేంద్రాల టీచర్ లు హెమ మాలిని,సఫియాబేగం,సైమ ఫిర్దోస్,శశి కళ,మహిళలు పాల్గొన్నారు.

## మండల స్థాయి గేమ్స్ లో ప్రతిభ చూపిన కేజీబీవీ స్టూడెంట్స్

ఇందల్వాయి సెప్టెంబర్ 24 (ప్రజా గళం) ఇందల్వాయి మండల కేంద్రంలోని సంస్థాన్ సిర్నపల్లిలో నిర్వహించిన క్రీడా పోటీల్లో ఇందల్వాయి కేజీబీవీ స్టూడెంట్స్ మార్చ్ ఫస్ట్ లో అద్భుతమైన ప్రదర్శన చూపి బహుమతులు అందుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో సిబ్బంది కేజీబీపీ ఎస్ ఓ మేడం మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల్లో మంచి ప్రతిభ చూపించి జిల్లా రాష్ట్ర స్థాయి రాష్ట్ర స్థాయి లోను ప్రతిభ చూపించి వారి భవిష్యత్తు లో స్పోర్ట్స్ కోటాలో మంచి ఉద్యోగాలు పొందవచ్చు అని కేజీబీవీ మేడం అన్నారు

# నేడు బోధన్ పట్టణంలో మిషన్ భగీరథ నీటి సరఫరా లో అంతరాయం.

## మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ వెల్లడి.



బోధన్ ప్రతినిధి,సెప్టెంబర్ 24: (ప్రజా గళం) బోధన్ పట్టణంలో ఈ నెల 25న శుక్రవారం మిషన్ భగీరథ నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడుతుంది అని మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ గురువారం ఒక పత్రిక ప్రకటనలో తెలిపారు.పట్టణంలోని శక్కర్ నగర్ లో 2,3,4,19,20,21,22,23,24 వార్డులలో,హౌ సింగ్ బోర్డులోగల 1,2,19, అలాగే గంజ్ ఏరియాలో 13,14,28 వార్డులలో మిషన్ భగీరథ నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడుతుంది అని అయన తెలిపారు. ఈ సందర్బంగా బోధన్ పట్టణ ప్రజలు సహకరించాలని కమిషనర్ జాదవ్ కృష్ణ కోరారు.

# శర్మ కుటుంబానికి బ్రాహ్మణ ఐక్యవేదిక అండ



ప్రజాగళం,ప్రతినిధి, (నాగార్జునసాగర్): వినాయక చవితి రోజున నాగార్జునసాగర్‌లో జరిగిన దుర్ఘటనతో తీవ్ర మనస్తాపానికి గురై స్వర్గస్తులైన బ్రహ్మశ్రీ దత్తు ప్రసాద్ శర్మ కుటుంబాన్ని బ్రాహ్మణ ఐక్యవేదిక ప్రతినిధులు పరామర్శించారు.కుటుంబ సభ్యులను ఓదార్చి, తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా బ్రాహ్మణ ఐక్యవేదిక తరపున కుటుంబానికి కొంత ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఆపదలో ఉన్న బ్రాహ్మణ కుటుంబాలకు అండగా నిలవడం తమ బాధ్యతగా భావిస్తున్నట్లు ఐక్యవేదిక ప్రతినిధులు తెలిపారు.ఈ కార్యక్రమంలో గంప రామారావు శర్మ, జ్యోతి కులకర్ణి పోలంపల్లి రమణ శర్మ నరసాపురం రవికిరణ్ శర్మ పాల్గొన్నారు.

# నామినేషన్ వేసిన జగన్ మోహన్ గౌడ్....




నిజామాబాద్ సెప్టెంబర్ 24 (ఇందూరు నేత్రం) అక్టోబర్ 4వ తేదీన జరగనున్న నిజామాబాద్ జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ మేనేజ్మెంట్ కమిటీ ఎన్నికల్లో ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా పోటీ చేయడం కోసం ఈరోజు రెడ్ క్రాస్ జిల్లా కార్యాలయంలో న్యాయవాది మల్లెపూలు జగన్మోహన్ గౌడ్ నామినేషన్ దాఖలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెడ్ క్రాస్ సేవలను జిల్లాలో ఇంకా మరింత పటిష్టం చేయడం కోసం, సేవా కార్యక్రమాలను విస్తృతం చేయడం తోపాటు ప్రజలకు ఎల్లవేళలా రక్తాన్ని అందించే విధంగా, జిల్లాలో అనేక సేవ నిర్వహించి ఇంకా అభివృద్ధి చేసే దిశగా ప్రయత్నం చేయడం కోసం ఈ ఎన్నికల్లో పోటీ చేస్తున్నానని తెలియజేశారు రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు మీ అమూల్యమైన ఓటును నాకు వేసి గెలిపించలని విజ్ఞప్తి చేస్తున్నాను అని తెలిపారు.

# ప్రభుత్వాసుపత్రిలో 750 బెడ్ లకు బడ్జెట్ ను వెంటనే కేటాయించి కార్మికులను పెంచాలి



నిజామాబాద్ సెప్టెంబర్ 24 (ప్రజా గళం) ఏఐటీయూసీ జిల్లా కార్యాలయంలో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి వై .ఓమయ్య, తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు పి. సుధాకర్ లు మాట్లాడుతూ GGH నిజామాబాద్ జనరల్ ప్రభుత్వ ఆసుపత్రిలో 615 బెడ్ లకు మాత్రమే కేటాయించడం జరిగిందని అన్నారు. GGH కు నిజామాబాద్ జిల్లాతో పాటు నిర్మల్,కామారెడ్డి జగిత్యాల, మహారాష్ట్రలకు సంబంధించి అనారోగ్యాలకు గురైన ప్రజలు వస్తున్నారని కనీసం ప్రతిరోజు 2000 తగ్గకుండా అవుట్ పేషెంట్ ఉంటున్నారని, రోజుకు 200 మంది ఇన్ పేషెంట్లు జాయిన్ అవుతున్నారని, కనీసం 1000 బెడ్లకు పెంచాలని ఏఐటీయూసీగా పోరాడుతుంటే గత రెండు సంవత్సరాల క్రితం 750 బిడ్డలకు (పడకలకు) అనుమతించారని కానీ బడ్జెట్ కేటాయించకపోవడంతో 615 బెడ్ లకు సంబంధించిన కార్మికులు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి తో పాటు నూతనంగా ప్రారంభమైన మాతా శిశు ఆసుపత్రిలో పనిచేస్తున్నారని దీని ద్వారా కార్మికులపై విపరీతమైన పని భారం పడి అనారోగ్యాలను పాలవుతున్నారని అన్నారు. ప్రభుత్వం వెంటనే 750 బెడ్ లకు సంబంధించిన బడ్జెట్ను కేటాయించాలని, కార్మికులకు పని భారం తగ్గించాలని, పనిముట్లు ఇవ్వాలని లేనియెడల యూనియన్ ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తామని తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కోశాధికారి ఫెరోజ్, తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ నాయకులు స్వరూప, కవిత,భారతి, పవిత్ర, సాయి, వెంకటేష్ ,వంశీ తదితరులు పాల్గొన్నారు.

# హరీశ్ వర్సెస్ కాంగ్రెస్

- –'క్షుద్ర పూజల' ఆరోపణలపై కోర్టుకెక్కిన హరీశ్ రావు
- –మహేశ్ గౌడ్, అద్దంకి దయాకర్‌పై డీఫమేషన్ కేసు
- –ఆధారాలతో నాంపల్లి కోర్టును ఆశ్రయించిన హరీశ్ రావు
- –తప్పుడు ప్రచారాలపై న్యాయపోరాటం చేస్తామన్న హరీశ్ రావు



హైదరాబాద్:సెప్టెంబర్ 24:కాంగ్రెస్ నాయకులు తనపై చేసిన అసత్య ప్రచారాలను నిరసిస్తూ బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మాజీ మంత్రి హరీశ్ రావు కోర్టులో డీఫమేషన్ కేసు ఫైల్ చేశారు. తాను క్షుద్ర పూజలు చేశానంటూ పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, కాంగ్రెస్ నేత అద్దంకి దయాకర్ తీవ్ర ఆరోపణలు చేశారని, ఇవన్నీ పూర్తిగా ఆధారరహితమైన అబద్ధాలని ఆయన మండిపడ్డారు. అన్ని సాక్ష్యాధారాలతో కోర్టును ఆశ్రయించగా, న్యాయస్థానం తన పిటిషన్‌ను స్వీకరించిందని, ఈ నెల 30వ తేదీ బుధవారం నాడు తన స్టేట్‌మెంట్‌ను రికార్డు చేయనున్నట్లు హరీశ్ రావు వెల్లడించారు. హరీశ్ రావు మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ నాయకులు తన వ్యక్తిగత ప్రతిష్టను దిగజార్చేలా బాధ్యతారాహిత్యంగా అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్, అద్దంకి దయాకర్ వంటి నాయకులు తనపై నిరంతరం అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. భవిష్యత్తులో కూడా తనపై కానీ, తమ పార్టీపై కానీ ఇలాంటి తప్పుడు ఆరోపణలు చేస్తే ఎవరినీ ఉపేక్షించేది లేదని, చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎన్నికల హామీలు నెరవేర్చలేక, ప్రజల్లో వస్తున్న వ్యతిరేకత , సమస్యల నుంచి దృష్టి మళ్లించేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం ఈ రకమైన 'డైవర్షన్ పాలిటిక్స్' కు పాల్పడుతోందని ధ్వజమెత్తారు. ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ అనర్హత వ్యవహారంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి గట్టి చెంపపెట్టు అని హరీశ్ రావు అభివర్ణించారు. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఒకవైపు రాజ్యాంగ సంరక్షకుడిగా మాట్లాడుతారని, మరి ఆయన సొంత పార్టీనే ఇతర పార్టీల ఎమ్మెల్యేలను అక్రమంగా చేర్చుకున్నప్పుడు ఆ రాజ్యాంగ సూత్రాలు ఏమయ్యాయని నిలదీశారు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు తర్వాతైనా పార్టీ మారిన శాసనసభ్యులకు కనువిప్పు కలగాలని ఆకాంక్షించారు. రాహుల్ గాంధీకి నిజంగా రాజ్యాంగంపై గౌరవం ఉంటే, బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేలందరి చేత వెంటనే రాజీనామాలు చేయించాలని డిమాండ్ చేశారు. దానం నాగేందర్‌కు ఎదురైన పరిస్థితే మిగిలిన ఫిరాయింపు ఎమ్మెల్యేలందరికీ ఎదురవుతుందని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి మూడేళ్లవుతున్నా ఇంతవరకు అసెంబ్లీకి డిప్యూటీ స్పీకర్ నియామకం చేపట్టకపోవడం వారి బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని హరీశ్ రావు విమర్శించారు. సభ హక్కుల ఉల్లంఘనపై బీఆర్ఎస్ తరఫున నోటీసులు ఇచ్చినప్పటికీ స్పీకర్ పట్టించుకునే పరిస్థితి లేదని, పార్టీ మారిన ఎమ్మెల్యేలను కాపాడేందుకే స్పీకర్ వ్యవస్థను ఉపయోగించుకోవడం శోచనీయమని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన 6 గ్యారంటీల అమలును పూర్తిగా గాలికి వదిలేసి ప్రజలను దారుణంగా మోసం చేశారని ఆరోపించారు.

కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న తప్పులను తెలంగాణ ప్రజలు స్పష్టంగా గమనిస్తున్నారని హరీశ్ రావు తేల్చిచెప్పారు.

# ఇందల్వాయి మండల స్థాయి క్రీడోత్సవాలు..

## ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి

ఇందల్వాయి సెప్టెంబర్ 24 (ప్రజా గళం) ఇందల్వాయి మండల కేంద్రంలోని సిర్నాపల్లి గ్రామంలో క్రీడా పుస్తకావిష్కరణ గావించి.. క్రీడా జ్యోతిని వెలిగించిన ఎమ్మెల్యే ఎమ్మెల్యే కు గౌరవ వందనం సమర్పించిన క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్న క్రీడాకారులు. అలరించిన చిన్నారుల ప్రదర్శనలుచదువుతో పాటు క్రీడలకు సమాన ప్రాధాన్యత ఇవ్వాల యువతను మైదానాల వైపు మళ్లించడమే ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి ఇందల్వాయి మండల స్థాయిలో క్రీడిత్సవ పోటీలు. సిర్నాపల్లి జెడ్పీ హైస్కూల్ లో గురువారం ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా నిర్వహించగా. నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా.ఆర్. భూపతి రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు స్థానిక నాయకులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు సాదరంగా స్వాగతం పలికారు. ఈ మేరకు ఎమ్మెల్యే క్రీడా పథకావిష్కరణ గావించి.. క్రీడా జ్యోతిని వెలిగించారు.

అటు క్రీడాకారులు ఎమ్మెల్యేకు గౌరవ వందనం సమర్పించగా.. ప్రారంభోత్సవం నృత్య ప్రదర్శన ఆహుతులను అలరించింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ ప్రతిభను కనబరచాలని, క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దారుఢ్యాన్ని పెంపొందించేందుకు ఎంతో దోహదపడతాయని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి అన్నారు. గత పదేళ్లలో క్రీడారంగాన్ని నిర్లక్ష్యం చేశారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో



ప్రజాపాలన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం క్రీడలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. యువతను మైదానాల వైపు మళ్లించి, వారిని చెడు వ్యసనాలు, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉంచాలనే ఉద్దేశంతో ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహిస్తోందన్నారు. క్రీడల్లో ప్రతిభ కనబరిచి ఉన్నత స్థాయికి ఎదిగిన వారికి స్పోర్ట్స్ కోటా ద్వారా ప్రభుత్వ ఉద్యోగాలు పొందే అవకాశాలు కూడా ఉంటాయని విద్యార్థులకు సూచించారు. రాష్ట్రంలోని ప్రతిభావంతులైన క్రీడాకారులను అంతర్జాతీయ స్థాయిలో పోటీపడేలా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. ఇందులో భాగంగానే సీఎం కప్ క్రీడా పోటీలను రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించడంతో పాటు స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకుందని తెలిపారు.

విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు

విద్యారంగానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే భూపతి రెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తాను కూడా ప్రభుత్వ పాఠశాలల్లోనే చదువుకున్నామని గుర్తుచేశారు. విద్యపై ప్రభుత్వం చేసే ఖర్చు భవిష్యత్ తరాలకు పెట్టే పెట్టుబడి అని పేర్కొన్నారు. నాణ్యమైన ఉచిత విద్యను అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలో సుమారు రూ.200 కోట్లతో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు చేస్తున్నామని, మల్కాపూర్(ఏ)లో నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. అదేవిధంగా ధర్పల్లిలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ నిర్మాణం చేపడుతున్నామని, ఆదర్శ పాఠశాలలను సైతం తెలంగాణ పబ్లిక్ స్కూళ్లుగా అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. అమ్మ ఆదర్శ పాఠశాలల ద్వారా పాఠశాలల్లో మౌలిక వసతులను మెరుగుపరుస్తున్నామని, మధ్యాహ్న భోజనం, కాస్మొటిక్ చార్జీలు, పాఠశాలల అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ప్రభుత్వ పాఠశాలలను మరింత అభివృద్ధి చేసుకుని విద్యార్థులకు మెరుగైన వాతావరణాన్ని కల్పించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. విద్యార్థులను అంతర్జాతీయ స్థాయిలో పోటీపడేలా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే తెలిపారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడలపై కూడా ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.

ఓటమి విజయానికి నాంది

క్రీడల్లో గెలుపోటములు సహజమని, ప్రతి ఓటమి మరో విజయానికి నాంది అని ఎమ్మెల్యే భూపతి రెడ్డి అన్నారు. క్రీడాస్ఫూర్తితో ముందుకు సాగుతూ నిరంతరం సాధన చేయాలని క్రీడాకారులకు సూచించారు. క్రీడాకారులు చెడు వ్యసనాలు, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండి చదువు, క్రీడలపై దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. అనంతరం వివిధ పాఠశాలల క్రీడాకారులకు బహుమతులు ప్రదానం చేశారు.క్రీడాకారులు భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, ఐడీసీఎంఎస్ మాజీ చైర్మన్ సాయరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కిషన్, నాయకులు పొలసాని శ్రీనివాస్, నవీన్ గౌడ్, సుదర్శన్, ఎల్ఐసీ గంగాధర్, ఆయా మండలాల పార్టీ అధ్యక్షులు అంబర్ సింగ్, గోవర్ధన్, నాయకులు ఉమ్మాజి నరేష్, ఆయా గ్రామాల సర్పంచులు, సొసైటీ చైర్మన్లు, వివిధ గ్రామాల నుండి తరలివచ్చిన క్రీడాకారులు, ఉపాధ్యాయులు, రాజు లు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఖైరతాబాద్ ఉప ఎన్నికల్లో ...

# బీజేపీ విజయం ఖాయం:

హైదరాబాద్:సెప్టెంబర్ 24:(ప్రజా గళం): ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ కేసులో సుప్రీంకోర్టు తీర్పును మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నానని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి తెలిపారు. పార్టీ ఫిరాయింపుల చట్టం ఉల్లంఘనపై సుప్రీంకోర్టు తీర్పు చెంపపెట్టు అని అభివర్ణించారు. ఇది అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీలకు గుణపాఠమని అన్నారు. పార్టీ ఫిరాయింపునకు పాల్పడిన ఎమ్మెల్యే దానం నాగేందర్ వ్యవహా రంలో సుప్రీంకోర్టు గురువారం స్పందించింది .ఈ నేపథ్యంలో దీనిపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కార్యాలయం ఓ ప్రకటన విడుదల చేసింది. నాడు కాంగ్రెస్ ఎమ్మెల్యేలను చేర్చుకుని బీఆర్ఎస్ ప్రభుత్వం చట్ట వ్యతిరేకంగా మంత్రులను చేసిందని.. నేడు బీఆర్ఎస్ ఎమ్మెల్యేను చేర్చుకుని కాంగ్రెస్ తమ పార్టీ తరపున ఎంపీగా పోటీ చేయించిందని గుర్తు చేశారు. త్వరలో జరగనున్న ఖైరతాబాద్ ఉప ఎన్నికలో.. రెండు ఫిరాయింపు పార్టీలకు



ప్రజలు బుద్ధి చెబుతారని ధీమా వ్యక్తం చేశారు. ఈ ఉప ఎన్నికలో బీజేపీ ఘనవిజయం ఖాయమని కిషన్ రెడ్డి జోస్యం చెప్పారు. దానం నాగేందర్ పిటిషన్ సుప్రీంకోర్టు కొట్టివేయడంతో ఖైరతాబాద్ అసెంబ్లీ స్థానానికి ఉప ఎన్నిక అనివార్యం అవుతుందని తెలిపారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఖైరతాబాద్ నుంచి దానం నాగేందర్ బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచి.. 2024లో జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో సికింద్రాబాద్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేశారని తెలిపారు.

## భీమ్ రెడ్డి బినామీలపై ఏసీబీ ఫోకస్..

## 8 ఇళ్లలో ఏకకాలంలో సోదాలు

**-పుప్పాలగూడలో ఏసీబీ మెరుపు సోదాలు**
**-8 మంది బినామీల ఇళ్లపై ఫోకస్**
**-ఆస్తుల పత్రాలు, బ్యాంక్ ఖాతాల పరిశీలన**
**-బినామీ ఆస్తుల నెట్‌వర్క్‌పై దర్యాప్తు**







హైదరాబాద్:సెప్టెంబర్ 24: డీఎస్పీ భీమ్ రెడ్డికి సంబంధించిన అక్రమాస్తుల కేసులో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) దర్యాప్తును వేగవంతం చేసింది. ఈ కేసు విచారణలో భాగంగా కీలక పరిణామం చోటుచేసుకుంది. భీమ్ రెడ్డికి చెందినవిగా భావిస్తున్న అక్రమాస్తులు, బినామీ వ్యవహారాలపై దృష్టి సారించిన అధికారులు, ఆయనతో సంబంధం ఉన్న ఎనిమిది మంది అనుమానిత బినామీలను పక్కా ఆధారాలతో గుర్తించారు. ఈ క్రమంలోనే హైదరాబాద్‌లోని పుప్పాలగూడ ప్రాంతంలో ఉన్న బినామీల నివాసాలపై ఏసీబీ బృందాలు ఏకకాలంలో మెరుపు దాడులు చేపట్టాయి. ఈ విస్తృత తనిఖీలు ఏసీబీ డీఎస్పీ జి. శ్రీధర్ ప్రత్యక్ష పర్యవేక్షణలో కొనసాగుతున్నాయి. బహుళ బృందాలుగా ఏర్పడిన అధికారులు అనుమానితుల ఇళ్లలో అంగుళం అంగుళం క్షుణ్ణంగా శోధిస్తున్నారు. ఈ సోదాల్లో భాగంగా బినామీల పేరిట ఉన్న ఆస్తుల రిజిస్ట్రేషన్ పత్రాలు, బ్యాంక్ ఖాతాల వివరాలు, చెక్కులు , ఇతర ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన కీలక ఆధారాలపై అధికారులు సుదీర్ఘంగా ఆరా తీస్తున్నారు. ప్రధానంగా డీఎస్పీ భీమ్ రెడ్డి తన అక్రమ సంపాదనను ఈ బినామీల పేరిట పెట్టుబడులుగా మళ్లించారనే బలమైన అనుమానాల నేపథ్యంలో ఈ సోదాలు అత్యంత ప్రాధాన్యత సంతరించుకున్నాయి.